నీటి డ్రమ్ములో పడి బాలుడి మృతి

దుండిగల్, మే10: నీటి డ్రమ్ములో పడి మూడేళ్ల బాలుడు మరణించాడు. ఈ ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పల్నాడు జిల్లాకు చెందిన వెంకటేశ్, మనోహరి దంపతులు. నగరానికి వలసొచ్చి గాజులరామారం పరిధిలోని బాలాజీ లే అవుట్‌లో రేకుల షెడ్‌లో ఉంటున్నారు. వెంకటేష్ తాపీ మేస్త్రీగా పనిచేస్తుండగా, మనోహరి గృహిణి. వీరికి ఇద్దరు కుమారులు. రోజువారీ మాదిరిగానే బుధవారం ఉదయం వెంకటేశ్ పనికి వెళ్లాడు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో చిన్న కొడుకు రిషి (3) ఇంటి వద్ద మామిడి పండు తిన్నాడు. చేతులు కడుక్కునేందుకు బాత్రూంలోకి వెళ్లి నీటితో నింపి ఉన్న చిన్న డ్రమ్ములో తల కిందులుగా పడిపోయాడు. కొద్ది సేపటి తర్వాత తల్లి మనోహరి బాలుడి కోసం వెతుకగా డ్రమ్ములో కనిపించాడు. వెంటనే భర్తకు సమాచారమివ్వగా, అతడు ఇంటికి చేరుకుని బాలుడిని సూరారంలోని నారాయణ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు.. మెరుగైన చికిత్స కోసం నిలోఫర్ దవాఖానకు తరలించాలని సూచించారు. దీంతో అదేరోజు బాలుడిని నిలోఫర్ వైద్యశాలకు తీసుకెళ్లి చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు గురువారం సాయంత్రం చనిపోయాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న తనిఖీలు

రూ. 22.84 కోట్ల నగదు స్వాధీనం

సిటీబ్యూరో, మే 10, (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.22.84 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.19.42 కోట్ల విలువ చేసే ఇతర వస్తువులు, 27,230.91 లీటర్ల అక్రమ మద్యాన్ని కూడా పట్టుకున్నట్లు చెప్పారు. 318 మందిపై కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 671 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించారని, 433 మందిపై ఎఫ్ ఐఆర్‌లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ. 22.20 లక్షల నగదు, రూ.కోటి 47 లక్షల విలువ చేసే వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

కాంగ్రెస్ గుండాగిరి

- కార్పొరేటర్ దేదీప్య కారు అద్దాలు.. ధ్వంసం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు
- జవహర్‌నగర్‌లో ఘటన
- మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు
- ఓర్వలేక, ఓటమి భయంతోనే మాపై దాడులు
- వెంగళ రావునగర్ కార్పొరేటర్ దేదీప్య

మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

వెంగళరావునగర్, మే 10: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుండాగిరికి పాల్పడ్డారు.. ఓర్వలేక, ఓటమి భయంతో దాడులకు తెగబడ్డారు.. బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్‌ను దూషిస్తూ, ఆమె కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటన శుక్రవారం జవహర్‌నగర్‌లో జరిగింది. బాధితురాలైన వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సివరేజ్ సమస్యపై ఫిర్యాదు రావడంతో జవహర్‌నగర్‌కు కార్పొరేటర్ దేదీప్య విజయ్ బయలుదేరారు. మార్గ మధ్యలో మసీదు గడ్డలోని చోటీ మసీదు వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గొడవ పడసాగారు. ఆ సమయంలో ఆటుగా వెళ్తున్న దేదీప్య విజయ్ వారిని గమనించి కారును ఆపారు. కార్పొరేటర్‌ను పరుష పదజాలంతో కాంగ్రెస్ కార్యకర్తలు దూషించారు. అక్కడ పార్క్ చేసిన ఆమె కారు అద్దాలను పగులగొట్టారు. ఓర్వలేక, ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమపై దాడులకు పాల్పడుతున్నారని కార్పొరేటర్ అన్నారు. యూసుఫ్‌గూడ ప్రాంతం నుంచి వచ్చిన అజ్జు, ఖాలిద్, మనోజ్, ఆదిల్.. మరికొంత మంది కాంగ్రెస్ గుండాలే ఈ దాడికి పాల్పడ్డారని ఆమె మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ గుండాగిరికి భయపడేదే లేదని, తమ పార్టీకి ఉన్న జనాధరణను చూసి అసూయతో దుష్ట కాంగ్రెస్ దాడి చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ దౌర్జన్యాలను ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు. కాగా, అనుమతి లేకుండా ప్రచారం చేసిన ఇరు పార్టీలపై కేసు నమోదు చేయడంతో పాటు కార్పొరేటర్ కారు అద్దాలు ధ్వంసం చేసిన వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు మధురానగర్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

జవహర్‌నగర్‌లో ధ్వంసమైన కార్పొరేటర్ కారు అద్దాలు

సరూర్‌నగర్ చెరువులో..

ఎల్బీనగర్, మే 10: సరూర్‌నగర్ చెరువులో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో సరూర్‌నగర్ చెరువులో ఓ వ్యక్తి శవం తేలియాడుతున్న సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని, నల్లటి టీ షర్టు, ప్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు సరూర్‌నగర్ పీఎస్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న రూ.34.31లక్షల నగదు, రూ.10.60 లక్షల విలువ చేసే పీడీఎస్ బియ్యాన్ని సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. గురువారం మేడ్చల్‌లో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో సంఘం సెక్యూరిటీ సొల్యూషన్ వాహనంలో క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ.32,54,400 నగదును పోలీసులు సీజ్ చేశారు. మరో కేసులో కేపీహెచ్‌బీలోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద క్యూఆర్ కోడ్ లేకుండా సీఎంఎస్ వాహనంలో తరలిస్తున్న రూ. 1,77,532 నగదును సీజ్ చేశారు. అదేవిధంగా.. షాద్‌నగర్ మీదుగా 35 టన్నుల బీడీఎస్ బియ్యం లోడ్‌తో వెళ్తున్న లారీని పట్టుకున్నారు. పెద్ద గోల్కొండ మీదుగా ఆటోలో తరలిస్తున్న వెయ్యి కిలోల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని, సీజ్ చేశారు. రాజేంద్రనగర్‌లోని కిస్మత్‌పూర్ మీదుగా లారీలో తరలిస్తున్న 17 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ మేరకు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో పట్టుకున్న మొత్తం రూ.34.31లక్షల నగదు, రూ.10.60 లక్షల విలువ చేసే పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసి, కేసులు నమోదు చేశారు.

మనీ లాండరింగ్ పేరుతో మహిళ ను బెదిరించి

రూ. 1.5 లక్షలు వసూలు చేసిన సైబర్ చీటర్స్

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): 'మీ పేరుతో 15 పాస్‌పోర్టులు, 60 ఏటీఎం కార్డులు ఇతర నిషేధిత వస్తువులు పార్సిల్‌లో ఉన్నాయి.. మనీ లాండరింగ్ జరుగుతుందన్న సమాచారంతో ఢిల్లీలో కేసు నమోదైంది..అరెస్టు వారెంట్ మీకు పంపిస్తున్నాం'.. అంటూ..గుర్తు తెలియని వ్యక్తి నగరానికి చెందిన ఓ మహిళకు ఫోన్ చేసి బెదిరించాడు. ఆమె బెదిరిపోయి వారి మాటలతో బయపడింది. 'మేం చెప్పినట్లు మీరు చేయకపోతే అరెస్టు చేయాల్సి వస్తుంది..మనీ లాండరింగ్ కేసు పెద్దది' అంటూ భయపెట్టించారు. 'మీరు లక్ష రూపాయలు వెంటనే మేం చెప్పిన నంబర్‌కు పంపిస్తే, మీ ఖాతాను తనిఖీ చేసి వెంటనే తిరిగి మీకు పంపిస్తాం' అంటూ నమ్మించారు. ఇలా భయపెడుతూ రూ.1.5 లక్షలు కాజేశారు. విషయం ఆమె భర్తకు చెప్పడంతో.. ఇదంతా మోసమని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కత్తితో బెదిరించి రూ.500 లాక్కెళ్లి..

బంజారాహిల్స్, మే 10: రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని అటకాయించడంతో పాటు కత్తితో బెదిరించి రూ.500 లాక్కెళ్లిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎన్‌బీటీ నగర్‌కు చెందిన డి.అశోక్ బంజారాహిల్స్ రోడ్ నం. 3లో చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం ఇంటి నుంచి నడుచుకుంటూ బయలుదేరిన అశోక్.. బంజారాహిల్స్ రోడ్ నం. 11లోని ఉదయ్‌నగర్ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని ఓ వ్యక్తి అటకాయించాడు. తన వద్దనున్న కత్తి చూపిస్తూ డబ్బులు కావాలంటూ డిమాండ్ చేశాడు. అతడి జేబులో ఉన్న రూ.500 లాక్కొని పారిపోయాడు. బాధితుడు అశోక్ గురువారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 384 సెక్షన్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఫొటోలు మార్ఫింగ్ చేసి..

యువతులను బెదిరిస్తున్న యువకుడి అరెస్టు

పీర్జాదిగూడ, మే 10: యువతుల ఫొటోలను అశ్లీల చిత్రాలుగా మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి బెదిరిస్తున్న ఓ యువకుడిని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. సరూర్‌నగర్‌కు చెందిన మహ్మద్ అర్షద్ షేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసుకున్నాడు. గూగుల్‌లోని ఇమేజ్ క్రియేటర్‌ను ఉపయోగించి తనకు తెలిసిన యువతుల ఫొటోలను అశ్లీల చిత్రాలుగా మార్ఫింగ్ చేస్తున్నాడు. ఆ తర్వాత ఆ యువతులను ప్రేమించాలని, లేదంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరిస్తున్నాడు. బాధిత యువతుల ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుడు అర్షద్‌ను శుక్రవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

మాటలతో మభ్యపెట్టి.. మంగళ సూత్రం చోరీకి యత్నం..

ఎల్బీనగర్ , మే 10: కూరగాయలు విక్రయిస్తున్న మహిళ వద్దకు వచ్చిన ఓ వ్యక్తి మాటల్లో పెట్టి ఆమె మెడలో ఉన్న మంగళ సూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించాడు. బాధితురాలు కేకలు వేయడంతో పారిపోయాడు. బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. సరూర్‌నగర్ నివాసి విద్యాజ్యోతి కూరగాయల వ్యాపారి. శుక్రవారం స్థానిక శ్రీసాయినగర్ కాలనీలో తోపుడు బండిపై కూరగాయలు విక్రయిస్తుండగా గుర్తు తెలియని ఓ యువకుడు (22) ఆమె వద్దకు వచ్చాడు. కూరగాయలు కావాలంటూ ఆపి, మాట్లాడుతూనే ఆమె మెడలో ఉన్న మూడు తులాల మంగళ సూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించాడు. వెంటనే ఆమె గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సరూర్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పీర్జాదిగూడ, మే 10: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మేడిపల్లి పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన కొండ శ్రీనివాస్‌గౌడ్ (45) ప్రైవేట్ ఉద్యోగి. చెంగిచర్ల క్రాంతికాలనీలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఈ నెల 6న రాత్రి రోజువారీ మాదిరిగానే ఉద్యోగానికి వెళ్లి ఇంటికి వచ్చాడు. శుక్రవారం అతడు ఉంటున్న ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో పక్కింటి వారు గృహ యజమాని దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా.. మృతదేహం కుళ్లిపోయి ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, శ్రీనివాస్‌గౌడ్ మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SERVICES

★Passport Slots @ 5 Days, Birth Day Certificate Correction & Death Certificate, Aadhar Card, Labour Licence Marriage Certificate. 9849408579, 9985559119
NT-327614

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-328125

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736.
NT-328116

BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు అగ్రిమెంట్ కలదు ఆఫీస్ అడ్రస్ నాగోల్ ఎక్స్ రోడ్: 9381721590
NT-339503

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-311886

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377
NT-311998

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716.
NT-328341

★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555.
NT-339504

PLOT FOR SALE

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666.
NT-320393

HOUSE FOR SALE

★New Maruthi Nagar, Dr. A.S. Rao Nagar, ECIL, House for Sale in 323 sq. yds, East Face, 25' Feet Road, @ 2 Cr. Ph: 9959151595
NT-328136

HOUSE FOR SALE

★KUNTLOOR, GVR Colony, Beside Central Nursery, N/F, 2 BHK Inde House sale, all amenities. 30 Feet Road. 100 % Vastu. 70 Lakhs Negot : 8688813460
NT-327703

★65 SQR. G+2+ Pent House Rental Income-22000/-, E/F, 100% vasthu, Rs 45L, with Municipal permission, Venkanna Hills, Kaman, Chinthal, Jeedimetla. Cell: 9246506857
NT-327701

FLAT FOR SALE

★For Sale -2 BHK Flat 1025 Sft, 2nd Floor, Parking & will all amenities Lotus Residency, Bandlaguda jagir near Kalimandir, Genuine buyers Contact: 9553670786, 9700053707.
NT-00993

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598.
NT-319748

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002
NT-328338

WANTED

jobs Apply Now!

★ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ సంస్థ పద్మపూజిత ఫైనాన్స్ & వీల్స్ మార్ట్‌లో పనిచేయుటకు ఇంటర్/ ITI/ డిప్లొమా/ డిగ్రీ చదువుకున్న యువకులకు ఉద్యోగాలు, జీతం: (14 వేలు-17,500/-) పెర్ఫామెన్స్, ఇన్సెంటివ్స్, నాన్ లోకల్స్ కోసం వసతి, బోనస్, మెడికల్ ఇన్సూరెన్స్ కలదు, సేల్స్ బ్రాంచ్ మేనేజర్-(M), సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-(M), సేల్స్ కౌంటర్ క్యాషియర్-(M), కలెక్షన్ లైన్ ఎగ్జిక్యూటివ్స్-(M), వయస్సు 20-35 సం॥లు, నియామక స్థానాలు: నాగోలు, LB నగర్, వనస్థలిపురం, కూకట్‌పల్లి, సూర్యాపేట, పద్మపూజిత ఆటో ఫైనాన్స్ మొదటి అంతస్తు, శ్రీ అమర లింగేశ్వర టవర్స్, యాక్సిస్ బ్యాంక్ పైన, LB నగర్, హైదరాబాద్ @ 9505237237, 8977939475.
NT-327706

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883
NT-339501

★Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412.
NT-327615

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131.
NT-328117

CHANGE OF NAME

I, NAGARATNA SUSHAMA DEEVI, W/o VENKATA SIVA PRATAP VUDUTA (old name). Age: 35 years, Occ: Housewife, R/o Flat No. 301, SVB Pearl, 3rd Floor, P No-136, 137, Pragathi Nagar, Bachupally, Medchal-Malkajgiri, Telangana-500090. I have changed my name as NAGA RATNA SUSHMA VUDUTA W/o VENKATA SIVA PRATAP VUDUTA, (new name).

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి !! +91 9324912075 కి కాల్ చేయండి
NT-016

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277-All

అర్జెంటుగా కావలెను

★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777.
NT-311994

CHANGE OF NAME

★I Amita, W/o. Satyanarayan Deepak, R/o. 1-8-155/1, 1st Floor, Four Square, Residency, Chikkadpally, Hyderabad-20 Change my name as Amita Agarwal W/o. Satyanarayan Deepak,
NT-038

★I Deepak, S/o. Satyanarayan, R/o. 1-8-155/1, 1st Floor, Four Square Residency, Chikkadpally, Hyderabad-20 Change my name as Satyanarayan Deepak S/o. Satyanarayan
NT-038

★I, Walthaty Srinivas Srihan Raju, S/o. Walthaty Surender Srinivas Raju, R/o. 16-11-20/7/B, Flat No. 201, Saleemnagar Colony, Hyderabad shall henceforth be known as Walthaty Srinivas Shrihan Raju sworn before Notary Ch.Ramesh Dated 10.5.2024
NT-01006

★I, CHAGAM SWARNA LATHA Legally Spouse of Service NO:- 2607366K, RANK:- HAV, NAME:- CHAGAM CHINNA KOTIREDDY, UNIT. 06 Madras Regt, C/o 56 APO, VILL & POST:- Sanjeevarao Peta, TEH: GIDDALUR, PIN:- 523367, DIST:- PRAKASAM, STATE:- ANDHRA PRADESH, Changed My name from CH SWARNA LATHA TO CHAGAM SWARNA LATHA and D.O.B. 10/10/1984 W/o HAV CHAGAM CHINNA KOTIREDDY Aadhar cand No 6179 6453 1753 Affidavit Signed by Advocate and NOTARY P.Raveendranath B.COM, B.L ON 02/05/24
NT-328141

PASSPORT LOST

★నేను, నరేష్ కుమార్ TN, S/o. T.S నరసింహన్ 35-42/5 సప్తగిరికాలనీ నేరేడ్‌మెట్ X రోడ్ హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న పాస్‌పోర్ట్ పోయినది (నంబర్ W5078655) 31-OCT-2022న జారీచేయబడింది దొరికినచో నెం. 9986567625 ను సంప్రదించండి.
NT-339509

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన వెంటనే... మీ "నమస్తే తెలంగాణ" ప్రకటనను సమర్పించగలరు.
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ. 75/-
Cell: 9848077857
అత్తాపుర్, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

నకిలీ పత్రాలతో ప్లాట్ విక్రయం..

నిందితుల అరెస్టు, రిమాండ్

కీసర, మే 10: నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఒక ప్లాట్‌ను విక్రయించిన కేసులో నలుగురు నిందితులను కీసర పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య కథనం ప్రకారం.. సఫీల్‌గూడకు చెందిన రాజేంద్రప్రసాద్ (70), లాలాపేటకు నివాసి దారం సచిన్ (32), తిరుమలగిరి నివాసి మాదాడి సంగీత (42), మారేడుపల్లి నివాసిమణికంఠ(25) కలిసి రాంపల్లిలోని సర్వే నంబర్ 381, 384, 387లోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన ప్లాట్‌నంబర్ 373లో సుమారు 500 గజాల స్థలానికి సంబంధించి నకిలీ పత్రాలను లాలాపేట నివాసి పద్మ పేరిట సృష్టించారు. ఆ తర్వాత ఆ నకిలీ పత్రాలతో రాజేంద్రప్రసాదర్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని, తిరిగి రూ.40 లక్షలకు మాదాడి యుగేందర్ రెడ్డికి విక్రయించాడు. ఆ తర్వాత 15 రోజులకే యుగేందర్ రెడ్డి కూడా వైశాలికి విక్రయించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మహేశ్, సోమ్‌నాథ్ ద్వారా నిందితులు ఈ వ్యవహారం నడిపించారని, వీరిద్దరిని ప్రధాన నిందితులుగా గుర్తించారు. వీరిద్దరికి ఆంజనేయులు, రామ్‌సింగ్ సహకరించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇప్పటి వరకు నిందితులు రాజేంద్రప్రసాద్, దారం సచిన్, మాదాడి సంగీత, మణికంఠను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ముక్క ఆంజనేయులు, రామ్‌సింగ్, యుగేందర్‌రెడ్డి పరారీలో ఉన్నట్టు కీసర ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు.

నకిలీ డాక్యుమెంట్ సృష్టించి ప్లాట్‌ను అమ్మిన కేసులో అరెస్టు అయిన నిందితులు

డ్రగ్స్ దందాలో రెస్టారెంట్ నిర్వాహకుల అరెస్టు

11 గ్రాముల కొకైన్ స్వాధీనం

సిటీబ్యూరో, మే 10 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ దందా చేస్తున్న లిటిల్ ఇడ్లీ నిర్వాహకులను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 11.34 గ్రాముల కొకైన్, 3.66 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన సాయి శరత్, శ్రావణ్ సోదరులు. ఇద్దరు 2019లో బంజారాహిల్స్‌లో లిటిల్ ఇడ్లీ పేరుతో ఒక రెస్టారెంట్‌ను ప్రారంభించారు. అందులో సాయి కిరణ్ ప్రధాన చెఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. శరత్ ప్రేమలో విఫలమై మద్యానికి, డ్రగ్స్‌కు బానిసయ్యాడు. ఈ క్రమంలో సాయి కిరణ్ యూసుఫ్‌గూడకు చెందిన శ్రీవాత్సవ్ రిషబ్‌కు పరిచయం చేశాడు. రిషబ్‌పై గతంలో ఎస్ఆర్‌నగర్‌లో డ్రగ్స్‌కు సంబంధించిన కేసులు ఉన్నాయి. ఇదిలాఉండగా.. రిషబ్ పరిచయం కావడంతో శరత్, శ్రావణ్ డ్రగ్స్ విక్రయించేందుకు ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా ముంబైలో డ్రగ్ పెడ్లర్లతో ఒప్పందం కుదుర్చుకొని, అవసరాన్ని బట్టి కొరియర్‌లో డ్రగ్స్ పంపించాలని ఒప్పందం చేసుకున్నారు. దీంతో ముంబై నుంచి కొరియర్‌లో డ్రగ్స్ రావడంతో దానిని రిషబ్ కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున బృందం నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ వద్ద కొరియర్‌తో వస్తున్న శరత్‌ను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా విషయం బయటపడింది. డ్రగ్స్‌తో ఉన్న కొరియర్‌ను రిషబ్‌కు ఇవ్వడానికి వెళ్తున్నానంటూ ఒప్పుకోవడంతో ఇద్దరు సోదరులతో పాటు రిషబ్‌ను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ప్లాట్ల పేరుతో మోసం..

జూబ్లీహిల్స్, మే10: హైవే ప్యారడైజ్ పేరుతో సంగారెడ్డి జిల్లా సదాశివపేట వెంకటాపురం వద్